జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
మంగళవారం ,16, జులై 2024 3 పేజీలు

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి




3లో..

## ఇష్టా రాజ్యంగా ఆర్ఎంపీల వైద్యం

### వైద్య పరీక్షలు లేకుండానే అధిక డోస్ ఇంజక్షన్లు

### తెలిసి తెలవని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం



బోధన్, (ప్రజా జ్యోతి)
నిబంధనల ప్రకారం రోగులకు, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించేందుకు మాత్రమే ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్), పీఎంపీ (ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్)లకు అవకాశముంది. కానీ, కొందరి అత్యుత్సాహం కారణంగా సుల్తానాబాద్ మండలంలోని గ్రామాలలో ఏకంగా వైద్యులుగా చెలామణి అవుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు మాత్రం ఇష్టారాజ్యంగా వైద్యం చేస్తున్నట్లు సమాచారం. వైద్య పరీక్షలు లేకుండానే అధిక డోస్ ఇంజక్షన్ లు ఇస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

## ప్రజావాణికి 91 ఫిర్యాదులు

నిజామాబాద్, జూలై 15 ప్రజా జ్యోతి (బ్యూరో) :



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయగౌడ్,డీపీఓ చక్రవర్తుల తరుణ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 500 నోటు.. ఒరిజినలా..? నకిలీదా..?

### ఎలా తెలుసుకోవడం?

మోర్తాడ్ జులై 15 ప్రజా జ్యోతి ప్రతినిధి

కొత్త కరెన్సీ ప్రజల్లోకి వచ్చిన తర్వాత నకిలీ నోట్ల బెడద తగ్గిందనుకున్నాం....మళ్లీ నకిలీలు చలామణిలోకి వస్తున్నాయి. ఎక్కువగా పెద్దనోట్లలోనే నకిలీలు కనిపిస్తాయి. ఇటీవల ఓ గ్రామ వాలంటీర్ వృద్ధులకు ఇచ్చే పింఛనులో నకిలీ నోట్లను పంపిణీ చేయడం చర్చనీయాంశమయ్యింది. అసలు ఈ నోట్లలో అసలుకు, నకిలీకి తేడా ఎలా ఉంటుందో తెలుసుకుందాం.? నకిలీ నోట్లను పైపైనా చూసి గుర్తించడం కష్టమే. కానీ, కాస్త తీక్షణంగా పరిశీలిస్తే అసలేదో.. నకిలీదేదో తెలిసిపోతుంది. అందుకే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒరిజినల్ నోటు ఏ విధంగా ఉంటుందో.. తెలియజేస్తూ ప్రజల్ని అప్రమత్తం చేస్తోంది.

**500 ఒరిజినల్ నోటు ఎలా ఉంటుందంటే...** ముందుభాగంలో నోటు ఎడమవైపు కిందిభాగంలో తెలుపు, గోధుమవర్ణంలో 500 సంఖ్య కనిపిస్తుంది.

నోటుని 45 డిగ్రీల కోణంలో వంచి చూసినట్లయితే.. నోటు కిందిభాగంలో ఉన్న ఆకుపచ్చ స్ట్రిప్‌లో 500 సంఖ్యని గమనించవచ్చు.

స్ట్రిప్ పైన 500 సంఖ్య దేవనాగరి లిపిలో రాసుంటుంది.

నోటు మధ్యభాగంలో మహాత్మాగాంధీ చిత్రపటం కనిపిస్తుంది.

నోటును వంచి చూసినప్పుడు ఆకుపచ్చ రంగులో ఉండే భద్రతా తీగ.. నీలంలోకి మారుతుంది.

భద్రతా తీగ కుడివైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంతకం, దానికింద ఆర్‌బీఐ చిహ్నం ఉంటాయి.

దాని పక్కనే 500 సంఖ్య ఎలక్ట్రోటైప్ వాటర్‌మార్క్‌ను గమనించొచ్చు.

నోట్ల సిరీస్‌ను తెలియజేసే సంఖ్యలు కుడివైపు కిందిభాగంలో ఎడమ నుంచి కుడికి సైజు పెరుగుతూ కనిపిస్తాయి.

నోటు కుడివైపు కిందిభాగం చివరన భారత జాతీయ చిహ్నం మూడు సింహాల బొమ్మ ఉంటుంది.

వెనక భాగంలో ఎడమవైపు నోటు ముద్రించిన సంవత్సరం ఉంటుంది.

స్వచ్ఛభారత్ నినాదంతో కూడిన లోగో కనిపిస్తుంది.

దేశంలోని 15 భాషల్లో నోటు విలువను పేర్కొంటూ భాషల ప్యానెల్ ఉంటుంది.

భాషల ప్యానెల్ పక్కనే దిల్లీలోని ఎర్రకోట చిత్రం కనిపిస్తుంది.

వీటిని పరిశీలించిన తర్వాత మీ వద్ద ఉన్న నోటు ఏ మాత్రం అనుమానాస్పదంగా అనిపించినా వెంటనే ఏదైనా బ్యాంకు సిబ్బందిని సంప్రదించింది.. అసలుదా..? నకిలీదా.? నిర్ధారించుకోండి.





## ఆదివారం అర్ధరాత్రి దొంగల హల్చల్

### దొంగిలించిన కారులో వచ్చి మరీ దోపిడీ

### సీసీ కెమెరాల్లో నమోదైన దొంగ ఛాయాచిత్రం

నిజామాబాద్,జులై 15 ప్రజా జ్యోతి (బ్యూరో):
నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముబారక్ నగర్,గంగాస్థాన్ ఫేజ్ వన్-1లో దొంగలు తాళాలు వేసిన ఇంటి తాళాలను పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. దొంగలు ముబారక్ నగర్ ప్రాంతంలోని క్యాతం కళావతి ఇంట్లో చొరబడి 30 వేల నగదు, ఒక ప్రభుత్వ అధికారి ఇంట్లో 50వేల నగదు అపహరించికెళ్లారు. అయితే దొంగలు దొంగిలించిన కారులో వచ్చి దొంగతనానికి పాల్పడడం గమనార్హం.ఇదే తరహా గత వారం రోజుల వ్యవధిలో దొంగిలించిన బైకులతో ఏటీఎం ఎత్తుకెళ్లిన విషయం జిల్లా వాసులకు తెలిసిందే.అయితే అదే దొంగల ముఠా సభ్యులే ఈ దొంగతనానికి పాల్పడ్డారని పోలీసులు అనుమానిస్తున్నట్టు సమాచారం.



## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దాం

**బోధన్,జూలై 15 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దామని సిపిఐ (ఎమ్ఎల్)ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు.




3లో..

# జులై నెలను డెంగ్యూ నెలగా పరిగణించబడుతుంది

సిరికొండ, జులై 15 ప్రజా జ్యోతి (ప్రతినిధి):





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిరికొండ లో జులై నెలను డెంగ్యూ నెలగా పరిగణించ బడుతుందని,దీనిలో భాగంగా సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల న్యావనంది, కొందూరు ప్రైమరీ స్కూల్ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల నందు సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమము చేపట్టటం జరిగిందని మండల వైద్య అధికారి అరవింద్ తెలిపారు.వర్షా కాలం కావడంతో కొత్తగా నీరు వచ్చి చేరుతోందని, ఇక్కడ నీరు కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి వ్యాపించే వ్యాధులైన కలరా, డయేరియా, పచ్చకామెర్లు, టైఫాయిడ్ లాంటి వ్యాధులు సంభవిస్తాయని,వాటి గురించి అవగాహన కార్యక్రమం, తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన వ్యాధి లక్షణాలు, చికిత్స మొదలగు అంశాల పైన అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఇదే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా హ్యాండ్ వాషింగ్ టెక్నిక్స్ గురించి పిల్లలకు ప్రదర్శించడం జరిగింది అలాగే మంచి మరియు చెడు స్పర్శ అలాగే సమతుల్య ఆహారం, పోషకాహారం వలన వ్యాపించే వ్యాధులు, పొగాకు, మత్తు పదార్థాలకు ఆకర్షితులయ్యే యువత తమ బంగారు భవితను ఏ విధంగా చెడగొట్టుకుంటున్నారో అన్న విశాయాలపై కులంకషంగా వివరించడం జరిగిందని తెలిపారు. చివరగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధులు,అవి వ్యాపించటానికి కారకాలైనటువంటి ఆడ అనఫిలిస్ దోమ ద్వారా మలేరియా, లేడీస్ ఈజిప్ట్ దోమ డెంగ్యూ, చికున్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయని,వాటి లక్షణాలు నివారణ చర్యల గురించి తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టిలను, కొబ్బరి చిప్పలను,పాత టైర్లను, వాడి పడేసినా పాత డబ్బాలను,సీసాలను, పాతకూలర్లను మొదలగు వాటిని పరిశీలించి నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఫ్రైడే డ్రై డే యొక్క ప్రాముఖ్యత ను తెలియ జేయడం జరిగింది. అలాగే వంట సరుకుల నిల్వ గదులను పరిశీలించి సూచనలను, సలహాలను సిబ్బందికి తెలియజేయడం జరిగింది. విద్యార్థినిలకు సి పి ఆర్, కార్డియో రిశాషిటేషన్ పట్ల అవగాహన ప్రదర్శన చేసి చూయించారు. ఆకస్మికంగా సంభవించే మరణాలను, సమాజంలో పౌరునిగా మన బాధ్యత నెరవేరాల్సి వచ్చినప్పుడు ఉపయోగించవలసిన అంశాల గురించి వివరంగా తెలియజేసి విద్యార్థినిలు కూడా ఈ సిపిఆర్ లో భాగమయ్యేలా చేసి వారితో కూడా సిపిఆర్ చేయించడం జరిగింది. అనంతరం విద్యార్థినిలకు ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేసి మొత్తం మీద వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు అరికట్టవలసిన చర్యల తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిరికొండ మండల ఆరోగ్య వైద్యాధికారి, ఆరోగ్య కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, జులై 15 ప్రజా జ్యోతి (బ్యూరో) :





జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జోన్-4 లో గల కంటేశ్వర్ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తనిఖీ చేశారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. అయితే పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సేవా కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి






సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిట్యాల అరవింద్

సిరికొండ, జులై 15 ప్రజాజ్యోతి (ప్రతినిధి): ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రతను పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిరికొండ మండల వైద్యాధికారి డాక్టర్ చిట్యాల అరవింద్ అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో 'సీజనల్ వ్యాధులు- నివారణ చర్యలు' అనే అంశంపైన సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డాక్టర్ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ చికిత్సకంటే నివారణ ముఖ్యమని, వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతలను విధిగా పాటిస్తూ వ్యాధుల పట్ల అవగాహనను కల్గి ఉంటే ఆరోగ్యకరమైన జీవితాలను పొందగలుగుతామన్నారు. పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని,లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచి వడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు. దోమకాటు వలన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, మెదడువాపు లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం వున్నదని, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పరిసరాలలో మురికి నీటి నిల్వలు, వ్యర్థ పదార్థాల వంటివి లేకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని దోమలు, ఈగలు క్రిమికీటకాల వంటివి నివారిస్తే అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టగలుతామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి పౌరుడు వ్యక్తిగత ఆరోగ్యంపైన చైతన్యమై ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, నోడల్ సూపర్ వైజర్ కె. రమేష్,వైద్య సిబ్బంది సవితా, మండోదరి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్

## తక్షణమే బోరు మోటారు మంజూరు

## సంతోషంలో జిరాయత్ నగర్ మహిళలు

నిజామాబాద్ జులై 15 ప్రజాజ్యోతి (బ్యూరో):

ఈనెల 13వ తేదీన ప్రచురితమైన నీటి సమస్య శీర్షికకు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ స్పందించినట్లు ఇందారపు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. కొద్దికాలంగా నీటి సమస్యతో బాధపడుతున్నటువంటి ఒకటో వార్డ్ జిరాయత్ నగర్ మాదిగ సంఘ మహిళలు తమ గోడును మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్ కి విన్నవించడంతో వారు స్పందించి కొత్త బోర్ సాంక్షన్ చేయడం జరిగిందని,బోర్ వేసిన తర్వాత వెంటనే నీళ్లు రావడంతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇందారపు రాజు మాదిగ, ఒకటో వార్డ్ కౌన్సిలర్, రెహమాన్ భాయ్ , ఇంతియాస్, కౌన్సిలర్ ఫయాజ్ , కౌన్సిలర్ అతిక్ భాయ్ ,జిరాయత్ నగర్ సంఘ మహిళలు,స్వప్న, లక్ష్మి, బాలమ్మ, మాదిగ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి హాకీ క్రీడాకారులు

సిరికొండ, జులై 15 ప్రజాజ్యోతి (ప్రతినిధి):

గత నెల 30వ తేదీన హైదరాబాదులోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో తెలంగాణ హాకీ అసోసియేషన్ వారు నిర్వహించిన జాతీయస్థాయి ఎంపిక పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్ తెలిపారు సబ్ జూనియర్ సౌత్ జోన్ నేషనల్ హాకీ పోటీలు జులై 19 నుండి కేరళ రాష్ట్రంలోని కొల్లం లో జరగనున్నాయని తెలిపారు జాతీయ స్థాయి హాకీ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక ఇవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులు పి రాములు ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసి చైర్మన్ లావణ్య వీడీసీ సభ్యులు మరియు జిల్లా హాకీ క్రీడా సంఘం అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి కార్యదర్శి రమణ తదితరులు అభినందించారు.







# స్కూల్లో సీజన్ వ్యాధులపై అవగాహన సందర్శన






**కోటగిరి, జూలై 15, ప్రజాజ్యోతి.**
సులేమాన్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాల సందర్శించడం సోమవారం జరిగింది ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు సీసనల్ వ్యాధు పై ఆరోగ్య అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పైన అవగాహనా కలిగించటం జరిగింది, విద్యార్థులు అందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించటం జరిగింది, స్కూల్ ఆవారాణలో పరిసరాలు శుభ్రంగా ఉండాలని తెలియ చేయటం జరిగింది, యాదగర్ పూర్ గ్రామం నందు గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొనటం జరిగింది ఈ గ్రామ సభలో ప్రజలకు సీసనల్ వ్యాధులు మరియు జాతీయ కిటక జనిత వ్యాధుల గూర్చి పూర్తిగా అవగాహనా కలిగించటం జరిగింది, ప్రజలు వారి వారి ఇంటి పరిసరాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలియ చేయటం జరిగింది నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షించు కోవచ్చు అని తెలియ చేయటం జరిగింది ఈ కార్యక్రమం నందు పాఠశాల హెడ్ మాస్టర్, గ్రామ కార్యదర్శి, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు అనంత లక్ష్మి, సవిత, ఎం.ఎల్.హెచ్.పి. దీక్షిత, ఆశ లక్ష్మి పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దాం




**బోధన్,జూలై 15 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దామని సిపిఐ (ఎమ్ఎల్)ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని పాన్ గల్లి పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు పూర్తికావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని ఇచ్చి గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు కటాఫ్ డేటా తొలగించి 4 వేల రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని రైతులకు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా కు 20 ఎకరాల లోపు ఉన్నవారికి ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని కాలు రైతుల గుర్తింపుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ధరణి సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేలు జీవనభృతిని వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు చేపట్టడం జరుగుతుందని ఈనెల 22న మహాలక్ష్మి మందిరం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పరిసర ప్రాంతాల పరిశుభ్రత తకు అవగాహన సదస్సు

**ఎడపల్లి,జూలై 15 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని జానకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలబాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహా సూచనలు చేశారు. రాజేశ్వర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన సీజనల్ వ్యాధులు శోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో వేడి చేసిన వంటలు కాళ్లు,చేతులు శుభ్రం చేసుకుని భోజనం చేయాలన్నారు. బాల బాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయులు బోధించే పాఠాలు దృష్టిలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పావని,నాగరాజు, ఏఎన్ఎంలు, గంగమణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పథకం క్రింద వివిధ మొక్కల పంపిణీ



**ఎడపల్లి,జూలై 15 ( ప్రజా జ్యోతి) :** ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద సోమవారం వివిధ రకాల మొక్కలను గ్రామ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ హరితహారం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఐదు మొక్కలను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పద్మావతి,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్,గిరి గిట్ల శ్రీనివాస్, కుంట సంతోష్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డి కి ఎమ్మెల్యే లు ఘన సన్మానం

**బోధన్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా హైదారాబాద్ లోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన నడుకుడ అన్వేష్ రెడ్డికి మాజీమంత్రివర్యులు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వీరితో పాటు వినయ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**బాల్కొండ నియోజక వర్గ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**భీంగల్ జూలై 15 ప్రజాజ్యోతి**





మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని మాజి మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీంగల్ మండల కేంద్రంలోని బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన భీంగల్ మండలానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలవి కానీ హామీలు ఇచ్చారు అని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ ఉంటే ఈ నెల లక్ష...వచ్చే నెల మెమొస్తే లక్ష తో పాటు తులం బంగారం ఇస్తాం అని అన్నారు..ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తోంది..లక్ష తో పాటు తులం బంగారం హామీ నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి కష్టం కాకూడదు అని కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించి గత పది ఏండ్లుగా పెళ్ళైన ఆడబిడ్డకు ఆర్థిక సహాయం చేసారని..ఈ ప్రభుత్వం మొన్నటి ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన లక్ష కు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు..ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం ఇచ్చిన కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ చెక్ లు పొందిన లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**75.వ వన మహొత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వేముల**

**మోర్తాడ్ జులై 15 ప్రజా జ్యోతి ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామంలోని కుప్కాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 75 వ "వన మహొత్సవం" లో భాగంగా సోమవారం రోజునా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించడానికి కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గతంలో హరితహరంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కేసిఆర్ చేపట్టారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. హరితహరం కార్యక్రమం ద్వారా తెలంగాణలో అనూహ్యంగా గ్రీన్ కవరేజ్ పెరిగిందని అన్నారు. మరో రెండు శాతం పెరిగితే తెలంగాణలో మంచి వర్షాలు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్త పర్చారు. దీని వల్ల గ్లోబల్ వార్మింగ్ కట్టడికి ఆస్కారం ఉన్నదని అన్నారు. మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఎఫ్.డి ఓ. భవాని శంకర్, ఎఫ్.అర్.ఓ రవీందర్, స్థానిక నాయకులు జెడ్.పి.టీ.సి బద్దం రవి, పార్టి అధ్యక్షులు కల్లేడ ఎలియ, ఎం.పి.డి.ఓ సునిత, ఏ.పి.ఓ శకుంతల స్థానిక పాఠశాల విద్యార్థులు స్థానిక ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.